## పాత, క్రొత్త నిబంధనలు

పాతనిబంధన ఇశ్రాయేలీయుల కను, యెహావో దేవునికి మధ్య జరిగిన ఒడంబడిక, మోషే ధర్మశాస్త్ర కాలములో నివసించినవారు దనికి బద్ధులై యుండిరి. అది క్రీస్తు వచ్చు వరకు అమలులో వుండెను (గలతీ 3:16-19, లూకా 16:16, రోమా 10 :4, 2 కొరింధి 3:14). క్రొత్తనిబంధన పాతనిబంధనకు బదులుగా యివ్వబడి నది (యిర్మియా 31:31, హెబ్రీ8: 7-13). క్రీస్తు సిలువ తరువాత తరములు సర్వజనులతో చేయబడిన క్రీస్తునిబంధన (మత్తయి 17:1-6, హెబ్రీ 1:1-5, హెబ్రీ 9:15-16) పాత నిబంధన కాలములో ప్రవక్తల ద్వారా ప్రజలు బోధింపబడిరి, క్రొత్త నిబంధన కాలములో క్రీస్తు ద్వారా బోధింపబడిరి (హెబ్రీ 1:1). మోషే ధర్మశాస్త్రము అసంపూర్ణమైనది (హెబ్రీ 10:1-5). క్రీస్తు ధర్మశాస్త్రము అయిన క్రొత్తనిబంధన సంపూర్ణమైనది (రోమా 8:1-3, యాకోబు 1:25). నీతిమంతులే పరలోకరాజ్యము చేరుదురు (మత్తయి 13:43-44, యోహాను 14:1-8). పరలోక రాజ్యవర్ణన కొరకు ప్రకటన 21, 22 అధ్యాయములు చదువుము.

### రెండు నిబంధనలు

అబ్రహాము యొక్క యిద్దరు భార్యలకును వారి కుమారులకు పోల్చబడినది. గలతీ 4:22-28 ఒకటి రాతిపలకల మీద వ్రాయబడెను (నిర్గమ 34:1). రెండవది హృదయముల మీద వ్రాయబడెను 2 కొరింధి 3:3- 12.

ఒకటి బాల శిక్షకుడు (గలతీ 3:24-26). రెండవది స్వాతంత్ర్యము నిచ్చు నియమము (యాకోబు 2:12).

మొదటిది లోపము గలది (హెబ్రీ 8:7). గనుక రెండవది చేయవలసి వచ్చెను (యిర్మియా 31:31, హెబ్రీ 8:8-13). మొదటిది మోషే ద్వారా యివ్వబడెను (యోహాను 1:17). మొదటిది ఛాయమాత్రమే (హెబ్రీ 10:1). మొదటది పాతదై ఎత్తివేయ బడెను (హెబ్రీ 8:13; 9:9; 7:19; కొలసీ 2:13-15). ఇప్పుడు క్రీస్తు మనకు మధ్యవర్తి ఆయన వ్రాసిన మరణశాసనము అమలులో వున్నది. హెబ్రీ 9:15,16,17, పౌలు, రోమీయు లకు వ్రాయుచు రెండు నిబంధనలను, యిద్దరు భర్తలకు పోల్చి ఒక స్త్రీ ఒకేసారి యిద్దరు భర్తలకు కలిగిన యెడల వ్యభి చారిణి అగునని వ్రాసెను (రోమా 7:1-4).

**-బి. ఆనందరావు**

**గుడిపూడి-6301403850**




# సత్యవాక్కు

**పోస్టు బాక్స్ - 80, కాకినాడ**

**ఆంధ్రప్రదేశ్ - 533 001.**

**ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547**

**ఎడిటర్ : జాషువా గూటం**

**క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు**

**సంపుటి - 43 జనవరి - 2022 సంచిక -6**


## క్రీస్తులో ఏకత్వము

పాతనిబంధన కాలములో మానవజాతి యంతయు రెండు జనాం గములుగా విభజింపబడి యుండెను. అవి యూదులు, అన్యజనులు అనునవి, యూదులు దేవుని సొంత ప్రజలనియు మిగిలిన వారందరు అన్యజనులనియు పరిగణింపబడుచుండిరి. వీరిద్దరిమధ్య గొప్ప వ్యత్యాసముండెను. వారు ఒకరితో నొకరు సంపర్కము లేకుండా యుండిరి. అట్టి పరిస్థితులలో యున్న లోకములోనికి క్రీస్తు వచ్చెను. ఆయన దాని సంతతిని మార్చుటకు వచ్చెను. యూదులని, అన్యజనులని ప్రజలను విడదీసిన ధర్మశాస్త్రమును తొలగించి దానిస్థానే క్రీస్తు క్రొత్తనిబంధన ననుగ్రహించెను. అన్యజనులలో నుండి క్రైస్తవులయిన వారికి అపో.పౌలు వ్రాయుచు, యేసు విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును (అనగా పాత నిబంధనను) పడగొట్టి మన ఉభయులను, (అనగా యూదులను అన్యజనులను) ఏకము చేసెను అని వారికి తెలియజేసెను (ఎఫెసీ 2:14).

ప్రయోజనాత్మకము లేని విషయములపై తెగలుగా విడిపోయిన మానవజాతినంతటిని ఏకము చేయుటకు యేసుక్రీస్తు ఈలోకమునకు వచ్చెను. ఆయన చనిపోవక ముందు

పరమందున్న తండ్రికి, "తండ్రీ, నాయందు నీవును, నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యము వలన నాయందు విశ్వాస ముంచు వారందరును ఏకమై యుండ వలెనని వారికొరకును ప్రార్థించు చున్నానని" చెప్పెను (యోహాను 17:20, 21). క్రీస్తులో అందరు ఏకమైయుండవలెనని ఆయన ప్రార్థన చేసెను.

**క్రీస్తు యొక్క సువార్త మొదట యూదులకు ప్రకటింపబడెను.** అటు తరువాత అన్యజనులకును కూడ ప్రకటింపబడెను. అన్యజనులలో నుండి మొదటిగా క్రైస్తవులయినవారు కొర్నేలియు, అతని యింటివారును, వీరిని గూర్చి అపొ.కా.10,11 అధ్యాయములలో మనము చదువగలము. క్రీస్తు యూదుల కొరకు మాత్రమే గాక ఈ లోక ప్రజలందరి కొరకును చనిపోయెను, గనుక ఆయనను గూర్చిన సువార్త సర్వలోకమునకు సర్వ సృష్టికి ప్రకటింపబడవలెనని ఆయన ఆజ్ఞాపించెను (మార్కు 16:15). సువార్త బోధించుటలో ఎవరిని విడిచి పెట్టరాదు. ఏ జాతివారిని నిర్లక్ష్యము చేయరాదు. అందరును ఇప్పుడు దేవుని యెదుట సమానులేయని క్రీస్తు యిచ్చిన ఆజ్ఞయొక్క భావము. యేసు చెప్పిన రీతిగనే సువార్త యూదులకు, సమరయులకు, అన్యజనులకు మొదటి శతాబ్ధములోనే బోధింపబడెను.

అయితే క్రీస్తునందు యూదుల తో అన్యజనులుకూడా సమానులే అను పాఠమును యూదులు నేర్చుకొనుట కష్టమాయెను. అయినను క్రైస్తవులుగ యుండవలెనంటే వారు దానిని నేర్చు కొనక తప్పలేకపోయెను. కొలస్సయి లోని సంఘమునకు వ్రాయుచు పౌలు క్రీస్తునందు "గ్రీసుదేశస్తుడని, యూదు డని భేదములేదు; సున్నతి పొందుట యని పొందకపోవుటయని భేదము లేదు; పరదేశియని, సిథియనుడని, దాసుడని, స్వతంత్రుడని లేదుగాని క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడని" తెలియజేసెను (కొలస్స



3:11). సున్నతి యూదునికి సర్వమై యుండెను. దానినిబట్టి అతడు మిగిలిన వారికంటె ఘనుడనని తలంచెను. గాని క్రీస్తు నందు సున్నతి పొందుట యందుగాని, పొందక పోవుట యందు గాని ప్రయోజన మేమియును లేదు. ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనము.

**దేవుడు అందరినీ సమానులుగ సృజించెనని బైబిలు చెప్పుచున్నది.** కొందరిని నీతిమంతులుగను, కొందరిని అనీతిమంతులుగను దేవుడు సృజించలేదు. కొందరిని దుర్మార్గులు గను, కొందరని సన్మార్గులుగను, మరి కొందరిని శ్రేష్ఠులుగను ఆయన చేయలేదు, మానవులలో హెచ్చుతగ్గు లేవైనాయున్న యెడల వాటిని మానవులే చేసికొనిరి.

**అందరినీ దేవుడు ప్రేమించు చున్నారు,** అందరికొరకు క్రీస్తు చనిపోయెనను సంగతిని మనము మరచిపోరాదు. మనుష్యుల గతము ఏమైయుండినను సరే, వారి జీవన స్థాయి ఏమైననుసరే వారు క్రీస్తు సువార్తను నమ్మి దానికి విధేయులైన యెడల వారందరు క్రీస్తులో ఏక మగుదురు. క్రీస్తులో గొప్పవాడని బీదవాడని లేదు; విద్యావంతుడని విద్యాహీనుడని లేదు, ఆయనలో జాతిగాని, వర్ణముగాని, కులముగాని లేదు. క్రీస్తులో అందరు ఒకటే. క్రీస్తే సర్వమును అందరిలో యున్నవాడగును. ఎవడైనను క్రీస్తునందున్న యెడల అతడు నూతనసృష్టి, పాతవి గతించెను, సమస్తమును క్రొత్తవి ఆయెను (1 కొరింథీ 5:17).

**యేసుక్రీస్తులో కులప్రసక్తి లేనే లేదు.** అగ్రకులస్థులని, తక్కువ కులస్థు లనే సందర్భమేలేదు. ఇతరులను తమ స్వలాభానికి వాడుకొనువారే ఈనాడు కులాన్ని నమ్మి దాని నవలంబించుదురు. ఒకడు మరియొకనిచే సేవ చేయించు కొను నిమిత్తమే అసలు కులతత్వము ఏర్పడెను. అది దేవునివలన కలిగినది కాదు. దేవుడెవరినీ వర్ణభేదముతో ఈలోకానికి పంపించలేదు.

**వర్ణభేద మట్టుంచి, ధనాన్ని బట్టి**

**మనుష్యులలో వ్యత్యాసమును చూపించుటను బైబిలు ఖండించుచున్నది.** అది యిట్లు బోధించుచున్నది: “నా సహోదరులారా... యేసుక్రీస్తును గూర్చి విశ్వాస విషయములో మోమాటము గలవారై యుండకుడి, ఏలాగనగా బంగారు ఉంగరము పెట్టుకొని ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన యొకడు మీ సమాజమందిరములోనికి వచ్చినప్పుడు మురికిబట్టలు కట్టుకొనిన దరిద్రుడును లోపలికి వచ్చిన యెడల మీరు ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన వానిని చూచి, సన్మానించి నీవిక్కడ మంచిస్థలమందు కూర్చుండుమని చెప్పి, ఆ దరిద్రునితో నీవక్కడ నిలుపుము, లేక ఇక్కడ నా పాదపీఠమునకు దిగువను కూర్చుండుమని చెప్పిన యెడల మీ మనస్సులో భేదములు పెట్టుకొని మీరు దురాలోచనతో విమర్శ చేసినవారగు దురుకారా? నా ప్రియ సహోదరులారా, ఆలకించుడి; ఈలోక విషయములో దరిద్రులైనవారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానము చేసిన రాజ్యమునకు వారసులుగాను ఉంచుటకు దేవుడేర్పరచుకొన లేదా? అయితే మీరు దరిద్రులను అవమానపరచుదురు. ధనవంతులు మీ మీద కఠినముగా అధికారము చూపుదురు; మిమ్మును న్యాయసభలకు ఈడ్చుచున్నవారు వీరేకదా? మెట్టుకు నీవలె నీ పొరుగువాని ప్రేమించుమని లేఖనములో ఉన్నట్టి ప్రాముఖ్యమైన యీ ఆజ్ఞను మీరు నెరవేర్చిన యెడల బాగుగనే ప్రవర్తించువారగుదురు. మీరు పక్షపాతముగలవారైతే... అపరాధులని తీర్చబడి పాపము చేయువారగుదురు'' (యాకోబు 2:1-9).

నీవు క్రైస్తవుడవగుటకు కోరుచున్న యెడల నీవు ధనికుడవో లేక ధనహీనుడవో యనునదికాదు; విద్యావంతుడవో విద్యాహీనుడవో యనునది కాదుగాని నీవు క్రీస్తు ప్రభువు యొక్క ఆజ్ఞలకు విధేయుడవగుదువో కాదో యనుననది ప్రాముఖ్యము. యేసు ప్రభువు సువార్తను నమ్మి దాని ప్రకారము నీవు చేయగలిగిన యెడల



క్రైస్తవుడవగుదువు. క్రైస్తవుడవు కాకముందు నీవు ఏదో కులానికి చెందినవాడవై యుండవచ్చును. అయితే శరీరము కేవలము నిష్ప్రయోజనము. ఆత్మయే జీవింపజేయునని యేసు చెప్పెను (యోహాను 6:63). క్రీస్తులో నీ కులము కేవలము నిష్ప్రయోజనము. ఆయన చెప్పిన మాటలే ఆత్మయు జీవమునై యున్నవని గ్రహించుము. క్రైస్తవులైన వారు మానవ కల్పిత బంధకములనుండి స్వతంత్రులైనవారు.

క్రీస్తునందు అందరు కలసి భుజింతురు, కలసి పనిచేయుదురు, కలసి ఆరాధింతురు, కలసి ఒండొరులకు సహాయము చేయుదురు. నిజ క్రైస్తవులలో వ్యత్యాసములు, భేదములు, స్వార్ధపర కోరికలు ఉండవు. వారు ఒకరినొకరు ప్రేమింపబద్ధులై యున్నారు. క్రైస్తవుడయిన తరువాత కూడ వర్ణ భేదములను పాటించువారున్న యెడల వారు నామకార్ధ క్రైస్తవులే గాని నిజక్రైస్తవులు కారు.

క్రీస్తునందు నీవు స్వతంత్రుడవు, సమానుడవు కాగోరుచున్న యెడల యేసు ప్రభువునందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు బొందుము, క్రీస్తు దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పుకొనుము, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మముపొంది నీ పాపముల నుండి స్వతంత్రుడవుకమ్ము. “యేసుక్రీస్తునందు మీరందరును విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. ఇందులో యూదుడని, గ్రీసుదేశస్తుడని, దాసుడని, స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అనిలేదు; యేసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు” అని లేఖనములు బోధించుచున్నవి (గలతీ 3:26-28). మీరు క్రీస్తులో ఏకము కాగోరుచున్నారా? అట్లయితే మీకు సమీపములో యున్న క్రీస్తుసంఘమును దర్శించండి, లేదా మీ కోరికను మాకు తెలియజేయండి.

క్రీస్తుసంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి!!

# దేవుని ప్రజలు

పాతనిబంధన కాలపు ప్రవక్త యగు హోషేయ భవిష్యత్ దేవుని ప్రజలను గూర్చి యిట్లు ప్రవచించాడు. “నా జనము కానివారితో మీరే నా జనము అని నేను చెప్పగా వారు నీవే మాదేవుడవు అని అందురు. ఇదే యెహోవా వాక్కు” (హోషేయ 2:23).

దేవుని జనముకాని ఈ జనము ఎవరు? తరువాత వారు దేవుని జనమియ్యిరి. అపో.పౌలు ప్రకారము వారు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందలి విశ్వాసులు. “యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు” (గలతీ 3:26-27).

ఈనాడు ఎవరు యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుదురో వారిని దేవుడు తన ప్రజలుగా ఎంచుచున్నారు. హోషేయ ప్రవచనము ఇట్లు నెరవేరుచున్నది.

ఈ ప్రజలు ప్రభువు యొక్క సంఘమై యున్నారు. అది దేవుని మందిరము (1తిమోతి 3:15). వారు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను తిరిగి జన్మించినందున దేవుని కుటుంబసభ్యులయ్యారు (యోహాను 3:3-5). వారు దేవుని బిడ్డలైన వారసులు, “అనగా దేవుని వారసులు, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల క్రీస్తు తోడి వారసులు” (రోమా 8:16,17).

ప్రతి యుగములోని దేవుని ప్రజలు మూడు ప్రాముఖ్య లక్షణములను కలిగి యుండిరి :

### విశ్వాసము యొక్క లక్షణము

“విశ్వాసము లేకుండ దేవుని కిష్టుడై యుండుట అసాధ్యము; దేవుని



యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను” (హెబ్రీ 11:6).

దేవుని ప్రజలు విశ్వాసభరితులు హేబెలు విశ్వాసముతో దేవునికి శ్రేష్ఠమైన బలి అర్పించెను (హెబ్రీ 11:4). విశ్వాసమును బట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను (హెబ్రీ 11:5). విశ్వాసమును బట్టి నోవహు ఓడను నిర్మించెను (హెబ్రీ 11:7). అబ్రాహాము యాత్రికుడైయుండి విశ్వాస మును బట్టి తన కుమారుని అర్పించెను (హెబ్రీ 11:9, 17-19). విశ్వాస మును బట్టి మోషే దేవుని ప్రజలను ఐగుప్తు బానిసత్వము నుండి వెలుపలికి రప్పించెను (హెబ్రీ 11:24-29). నేటి క్రైస్తవులు యేసుప్రభువు తమ పాపముల విషయమై మృతిబొంది, సమాధిచేయబడి మూడవదినమున సజీవునిగా లేచెనని విశ్వసించుదురు. ఆయన మృతులలో నుండి పునరుత్థానుడగుటయే గాక పరలోకమునకారోహణుడాయెను, దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను. విశ్వాసమును బట్టి క్రైస్తవులు ఆయన మరలవచ్చుననియు మృతులకును, సజీవులకును తీర్పుతీర్చుననియు, దుష్టులను శిక్షించుననియు, నీతిమంతులకు పరలోక నిత్య నివాసమునను గ్రహించుదనియు నమ్ముదురు.

### ఆరాధించేతత్వము

“దేవుడు ఆత్మయై యున్నాడు గనుక ఆయననారాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను” (యోహాను 4:24).

హేబెలు, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు మొదలగు వారందరు దేవునికి బలులనర్పించిరి. ఇశ్రాయేలీయులు దేవాలయము దగ్గర బలులతోను, దశమభాగములతోను,

పండుగ దినములతోను, సబ్బాతుల తోను, ప్రార్ధనలతోను, అర్పణలతోను ఆరాధించిరి. క్రైస్తవులు దేవుని ప్రభురాత్రి భోజనముతోను, పాటల తోను, ప్రార్ధనతోను, వాక్యోపదేశము తోను, కానుకలతోను ఆరాధింతురు (అపొ.కా. 2:42, 20:7, ఎఫెసీ 5:19, 1 కొరింధి 16:1,2). దేవునిచే అంగీకరింపబడే ఈ తత్వాన్ని యేసు బాగుచేసిన పుట్టుగ్రుడ్డివాడిట్లు చెప్పాడు: "దేవుడు పాపుల మనవి ఆలకింపడని ఎరుగుదుము. ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును" (యోహాను 9:31).

### నీతిమంతము

"కావున మీరు ప్రభువైన యేసు క్రీస్తును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరుపారి యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపడుచు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట యందు విస్తరించుచు, ఆయన యందు నడుచు కొనుడి" (కొలస్స 2:6,7).

నోవహు నీతిమంతుడు. అతడు దేవునితో నడిచాడు (ఆది.కా. 6:9). లోతు నీతిమంతుడు (2పేతురు 2:7,8) "మోషే భూమిమీద ఉన్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు" (సంఖ్యా 12:3). తమ పాపములు క్షమించబడిన క్రైస్తవులు "దేవుని భయముతో పరిశు ద్ధతను సంపూర్తిచేసికొనుచు శరీర మును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి "తమ్మును తాము పవిత్రులనుగా చేసికొందురు (2 కొరింధి 7:1).

మిత్రుడా నీవు దేవుని ప్రజలలో ఒకడవా? నీవు దేవుని బిడ్డవా? క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందుట ద్వారా నీవు దేవుని బిడ్డకాగలవు.

– జాన్సన్



# సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము

సువార్తకు యేసుక్రీస్తు యొక్క సిలువ కేంద్రమైయున్నది. రక్షణ సంకల్పమంతయు మానవ పాపపరిహా ర్ధము బలిగా అర్పించబడిన క్రీస్తు పై ఆధారపడియున్నది. అయినను మొదటి శతాబ్ధములో సిలువను గూర్చిన వార్తకొందరికి అభ్యంతర ముగా యుండెను. నాటి కాలమందున్న యూదులకు, అన్యులకు కూడ సిలువ వేయబడిన క్రీస్తు అభ్యంతరముగా యుండెను.

సిలువ వేయబడిన మెస్సీయను గూర్చి బోధించితే యూదుల యొక్క దురభిమానమును రేకెత్తించుట యగును. మరియు తర్కవాదమునకు నాంది పలుకునట్లగును (అపొ.కా. 26:23). యూదులు విజేయుడైన మెస్సీయానుకోరుకొనిరి. ఆయన మహాత్కార్యముల వలన దావీదు యొక్కయు, సొలొమోను యొక్కయు సింహాసనమును (రాజ్యమును) పునరుద్ధరించును. అయితే యేసు యొక్క సిలువ యూదునికి గొప్ప అభ్యంతరమాయెను. ఆయన భూరాజ్య మును స్థాపించలేదు సరిగదా సిలువపై మరణించెను. ఆయన మెస్సీయ కాదని వారు తలంచిరి. ఈ విషయంలో యూదుడు యేసును గూర్చి తెలిసి కొనకముందు తన దురభిమానమును విడిచిపెట్టాలి. యూదులు సూచక క్రియల నడుగుచుండిరి. గాని ఆ సూచన క్రియలను అధిగమించి వారు తమ నేత్రములను తెరువవలసి యుండెను (రోమా 1:3,4).

అన్యజనులు కూడ వారు క్రీస్తును గూర్చి నేర్చుకొనకముందు కొన్ని సంగతులు మరువ వలసినవారై యుండిరి. ఏ క్రొత్త పద్ధతికైనా దాని యొక్క బాగోగులను అంచనా వేసి కొనుటకు వారు సంసిద్ధులై యుండిరి. గాని క్రీస్తునొద్దకు నడిపించుటక మవుసరమైన పరిజ్ఞానములేకుండిరి.

యూదులు, అన్యజనులు కూడ దురభిమాన ద్వేషమువలన, సిలువ వేయబడిన క్రీస్తును అంగీకరించుటకు అభ్యంతరములను కలిగియుండిరి.

అయితే క్రీస్తును గూర్చిన ప్రకటన అందరి ఆశలను నెరవేర్చునట్టిదికాదు. యూదులను సంతోషపెట్టుటకు క్రీస్తును యుద్ధజయశాలిగ ప్రకటించలేదు. అన్యజనులను సంతోషపెట్టుటకు ఆయనను వేదాంతశాలిగ ప్రకటించలేదు. గాని ఆయన సిలువ వేయబడిన క్రీస్తు అని ప్రకటింపబడెను.

సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుట మానవుని వలన కలిగినది కాదు. దేవుని యొక్క దివ్య సంకల్పము వలన సిలువలో మాత్రమే మానవుని రక్షణ, దేవుని శక్తి జ్ఞానము ఇమిడియున్నది (1 కొరింధి 1:18-31; రోమా 1:16,17). రక్షింపబడుచున్నవారికి సిలువవేయబడిన క్రీస్తు దేవుని శక్తియు, జ్ఞానమునైయున్నారు (1 కొరింధీ 1:18; 31).

- రాన్ బ్రాయన్ట్

## చరిత్రాత్మకుడైన యేసు

పౌరాణిక ప్రజలందరి కంటె యేసును గూర్చిన ఋజువులు చరిత్రలో బోలెడున్నాయి (బిసి 4-ఎడి 30). 5000 గ్రీకు లిఖితపత్రములు, వేలకొలది క్రొత్తనిబంధన ప్రతులు, పురాతనమైనవి నేటికిని ఉన్నాయి. అవి ఇంచుమించు క్రీ.శ.130లో వ్రాయబడి ఉంటాయి. యేసు భూమిమీద నివసించిన మానవుడని, దేవుని కుమారుడని తెలియజేయుచున్నాయి.

ఆత్మావేశలేఖకులైన 8మందిచే క్రొత్త నిబంధన వ్రాయబడినది. వారి వ్రాతలన్నిటిలో 1500సార్లు యేసును గూర్చి చెప్పారు. ఆ లేఖకులలో



కొందరు ఆయన పరిచర్యచేయుచున్న కాలములో ఆయనతోనే యున్నవారు (ఉదా: మత్తయి, యెహాను, పేతురు). మరికొందరు ఆయనతోను లేక ఆయన శిష్యులతోను సన్నిహిత సంబంధము గలవారు (ఉదా: మార్కు, యాకోబు, యూదా, లూకా). ఆయన పునరుత్థానుడైన 15 సంవత్సరముల కాలములోనే వారు యేసును గూర్చి వ్రాసారు.

యేసు యొక్క సహోదరుడైన యాకోబు బహుశ క్రొత్తనిబంధన లేఖకులలో ప్రధముడు. అతడు చారిత్రాత్మకుడని క్రొత్తనిబంధన లేఖకులేగాక యూదుల చారిత్రాత్మకలేఖకుడైన జోసిఫస్ కూడ అంగీకరించాడు. అతడు క్రీ॥శ॥ 37-100 కాలములో జీవించిన చరిత్రకారుడు. క్రీ॥శ॥ 45లో యాకోబు ఇట్లు వ్రాసాడు : "దేవుని యొక్కయు ప్రభువైన యేసు క్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్యదేశములయందు చెదరియున్న పండ్రెండు గోత్రముల వారికి శుభమని చెప్పి వ్రాయునది" (యాకోబు 1:1).

క్రొత్తనిబంధనలో యున్న ఋజువులే యేసుక్రీస్తు దేవుని కుమారుడని నిరూపించుటకు బోలెడంత సరిపోతాయి. ఆయన ఒకప్పుడు భూమి మీద చలించారు, మృత్యుంజయుడై పరమున కారోహణుడయ్యారు. ఆయనను బట్టియే మానవ చరిత్ర అంతయు క్రీస్తు పూర్వమునియు, క్రీస్తుశకములో అనియు లెక్కింపబడుచున్నది.

-డేవిడ్ ఫేనింగ్

**మా వద్ద 25 రకములకు పైగా సువార్త సంబంధిత పుస్తకములున్నవి. వాటి పోస్టేజి నిమిత్తము రూ. 120/-లు మాకు ఎమ్.ఒ. చేసి ఉచితముగా పొందండి**

**సత్యవాణి**
**7-9-35,**
**సాంబమూర్తి వీధి,**
**కాకినాడ - 533 004.**

# విశ్రాంతి దినము క్రైస్తవులు

దేవుడు ఏడవదినమందు విశ్రాంతి నొందెను గదా, మనమును విశ్రాంతి (సబ్బాతు) దినమును పాటించవలెనా? శనివారమున గాక ఆదివారమున సంఘ ఆరాధనలు ఎందుకు జరుపుదురు?

దేవుడు ఏడవదినమందు విశ్రమించెననునది వాస్తవమే. "దేవుడు తాను చేసిన తన పని యేడవ దినములోగా సంపూర్తి చేసి తాను చేసిన తన పని యంతటి నుండి యేడవదినమున విశ్రమించెను" (ఆది.కా. 2:2). మరల ''ఆరు దినములలో యెహోవా ఆకాశమును, భూమియు, సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి యేడవ దినమున విశ్రమించెను. అందుచేత యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను (నిర్గమ 20:11).

''మరియు దేవుడు ఏడవ దినమందు తన కార్యములన్నిటిని ముగించి విశ్రమించెను" (హెబ్రీ 4:4). "కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించిన వాడు కూడ తన కార్యములను ముగించి విశ్రమించును. కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్టుగా మనలో ఎవడును పడిపోకుండ ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్తపడుదము'' (హెబ్రీ 9-11). దేవుడు చేసిన పని యంతటిని గూర్చి ఆదికాండము మొదటి అధ్యాయములోను, నిర్గమ 20వ అధ్యాయములోను చెప్పబడియున్నది. ఆరుదినములలో భూమ్యాకాశములు, సమస్తసృష్టి జరిగించబడెను, విశ్వములో క్రమము, జీవము ప్రతిష్ఠింపబడెను. భూమి మానవ నివాస యోగ్యముగా చేయబడెను.

ప్రశ్న : దేవుడు తన పని



యంతటి నుండి విశ్రమించెనా? లేక ఆయన సృష్టి 'పని' ఇంకా కొనసాగుచున్నదా? హెబ్రీ 4లో దేవుని ప్రజలకు నిలిచియున్నది విశ్రాంతి. అది విశ్రాంతి దినము కాదు. అదివారములో ఏడవదినమును గూర్చి చెప్పబడలేదు. హెబ్రీ 4లో చెప్పబడిన దేవుని ప్రజలకున్న విశ్రాంతి పరలోకము. అక్కడ యేసు వున్నారు. "యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు. గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము" (హెబ్రీ 4:14).

విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించవలెనని ఇశ్రాయేలీయులు మాత్రమే ఆజ్ఞాపింపబడిరి (నిర్గమ 20:11). ఐగుప్తు బానిసత్వము నుండి వారు విముక్తి నొందిన దానికి జ్ఞాపకార్థముగా అది వారికీయబడెను. "నీవు ఐగుప్తు దేశమందు దాసుడవై యున్నప్పుడు నీ దేవుడైన యెహోవా బాహుబలము చేతను, చాచినచేతి చేతను నిన్ను అక్కడ నుండి రప్పించెనని జ్ఞాపకము చేసికొనుము. అందుచేతను విశ్రాంతి దినమును ఆచరింపవలెనని నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెను" అని మోషే ఇశ్రాయేలీయులకు హెచ్చరిక చేసెను (ద్వితీ 5:15). వారి కంటే ముందున్న తరములకు విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ ఇయ్యబడలేదని మోషే ఇశ్రాయేలీయులకు హెచ్చరిక చేసెను (ద్వితీ 5:15). వారి కంటె ముందున్న తరములకు విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ ఇయ్యబడలేదని మోషే వారికి విశదపరచెను.

అతడిట్లు చెప్పెను : ''మన దేవుడైన యెహోవా హోరేబులో మనతో నిబంధన చేసెను. యెహోవా మన పితరులతో కాదు, నేడు ఇక్కడ సజీవులమై యున్న మనతోనే ఈ నిబంధన చేసెను" (ద్వితీ 5:2,3). అది ఇశ్రాయేలు జనాంగమున కీయబడెను. విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ అన్యులకెవ్వరికీ

ఈయబడలేదు. అది ఇశ్రాయేలీయులకు మాత్రమే ఈయబడెను.

ఆదివారమున సంఘముగా ఎందుకు కూడుకొనాలి? దాని జవాబు సూక్ష్మంగా "అట్లు చేయమని ప్రభువే సెలవిచ్చారు!" ఎట్లు? మన ప్రభువు ఆదివారమున సమాధి నుండి తిరిగి లేచారు (మార్కు 16:1-6, అపొ.కా. 2:1-47). ఆదివారము అనగా వారములో మొదటి దినము! ఏడవ దినము కాదు. పరిశుద్ధాత్మచే నడిపించ బడుచున్న అపొస్తులుల మాదిరిని ఆదిమ సంఘము అనుకరించెను.

పౌలు కూడ పరిశుద్ధాత్మపూర్ణుడై ఆదివారమున సంఘంరాధనలో పాల్గొనెను. "దివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను'' (అపొ.కా.20:7). ఆదివారమున వారు చందా పోగుచేయవలెనని హెచ్చరింపబడిరి (1కొరింధీ 16:2). అయితే ఆదివారము సబ్బాతు (విశ్రాంతి) దినమని ప్రభువైన యేసు గాని, పరిశుద్ధాత్ముడుగాని, అపొస్తలులుగాని ఎన్నడు చెప్పలేదు. ఆదివారము సబ్బాతు దినము కాదు. అదివారములో మొదటి దినము! ఏడవదినము కాదు. ఇశ్రాయేలీయులకు వలె ఆదివారము క్రైస్తవులకు విశ్రాంతి దినముకాదు. అట్లని ఎక్కడా చెప్పబడలేదు. మన విశ్రాంతి పరలోకము గాని వారములో ఏడవ దినముకాదు.

ఇశ్రాయేలీయులకీయబడిన విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ ప్రకారము ఆ దినమందు ఎవ్విధమైన పని చేయకూడదు ఇంకా అదొక్కటే నిషేధము కాదు. ఇంటిలో అగ్ని రాచబెట్టకూడదు, ముప్పావుమైలు కంటె ఎక్కువ దూరము ఆదినమందు ప్రయాణము చేయకూడదు. మోషే ఇశ్రాయేలీయుల సర్వసమాజమును పోగుచేసి ఇట్లు ఆజ్ఞాపించెను : "మీరు ఆరుదినములు పని చేయవలెను,



ఏడవది మీకు పరిశుద్ధ దినము అది యెహోవా విశ్రాంతి దినము, దానిలో పనిచేయు ప్రతివాడును మరణశిక్ష నొందును. విశ్రాంతి దినమున మీరు మీ యిండ్లలో అగ్ని రాజబెట్టకూడదు" (నిర్గమ 35:2,3).

"అప్పుడు వారు (అపొస్తలులు) ఒలీవలవనబడిన కొండ నుండి యెరూషలేమునకు తిరిగి వెళ్లిరి, ఆ కొండ యెరూషలేమునకు విశ్రాంతి దినమున నడవదగినంత సమీపమున ఉన్నది" (అపొ.కా. 1:12). సబ్బాతును గూర్చిన ఆజ్ఞను అతిక్రమించువాడు చంపబడవలెను (నిర్గమ 35:2). అది ఇశ్రాయేలులో జరిగించబడెను (సంఖ్యా 15:32-36). అట్టి ఆజ్ఞ ఇశ్రాయేలీయులకే గాని అన్యజనులకు ఎన్నడు ఇయ్యబడలేదు. క్రొత్త నిబంధనలో అట్టి ఆజ్ఞ యేమీలేనేలేదు. ఏదైనా ఒకరోజు విశ్రాంతి దినమని మనకు చెప్పబడలేదు. గనుక ఆ రోజులలో పనిచేసికొనుట తప్పుకాదు. క్రైస్తవులకీయబడిన విశ్రాంతి సబ్బాతు దినముకాదు గాని అది పరలోకము! ఈ గొప్ప సత్యమును గ్రహించినప్పుడు విశ్రాంతికి, విశ్రాంతి దినముకు యున్న సందేహములు మటుమాయమగును!

**-క్లెమ్‌తుర్మన్**

## విగ్రహారాధన, పురాతనం, ఆధునికం

ప్రతిమానవుని హృదయం విగ్రహారాధనకు నిలయమని గమనించుట భయంకరమైనది!

అంతరంగిక ఆత్మీయ తలంపుల సమ్మేళనం ఒక విగ్రహమని చెప్పవచ్చును. పురాతనకాలంలోను, ఆధునికముగాను కూడ దేవుని నుండి తొలగిపోయి ఆయనకు బదులుగా వేరొక దానిని కౌగలించుట విగ్రహారాధనయే. నిజానికి విగ్రహములు ప్రకృతి అతీతములని ఎన్నడు తలంచరు. అవి విగ్రహములని కూడ తలంచరు. కొందరు రాశిఫలములను

బట్టియు, జ్యోతిష్యమును బట్టియు తమ జీవితమును గడుపుదురు. మరి కొందరు తమ శరీరములనే విగ్రహములుగా చేసికొనియున్నారు. యిది సహజ సిద్ధముగా మీదబడుచున్న వయస్సును కాదనుచు నిత్య యౌవ్వనలుగా యుండాలనుకోవడం విగ్రహారాధనయే. అయినను ధనము, శక్తి, విలాసములు ఆధునిక విగ్రహములై నేడున్నవి.

దేవుని స్థానంలో ప్రజలు విగ్రహముల నెందుకు ఎంచుకొనుచున్నారు? ముఖ్యకారణం యేమంటే వారు దేవునికి బాధ్యులుగా ఉండుటకు నిరాకరిస్తారు. మనము దేవునికి లెక్క అప్పగించవలసిన వారము. మన షరతులను బట్టి దేవుని కలసికొనలేము గాని ఒక విగ్రహాన్ని మన షరతులను బట్టి కలసికొనగలము. ఎందువలననగా విగ్రహము మనము సృష్టించుకొన్నదే, గనుక అది సంపూర్తిగా మన ఆధినములో యుంటాది. మన యిష్టము వచ్చిన చోట దానిని పెట్టుకోవచ్చు, దాని స్థానమును పదేపదే మార్చుకోవచ్చును! మనం విగ్రహములను మలుచుకోవచ్చును! దేవుని మనం మల్చలేము.

“యెహోవా సెలవిచ్చునదేమనగా – అన్యజనముల ఆచారముల నభ్యసింపకుడి. ఆకాశమందు అగపడు చిహ్నాములకు జనములు భయపడును, అయితే మీరు వాటికి భయపడకుడి. జనముల ఆచారములు వ్యర్థములు, అడవిలో ఒకడు చెట్లు నరకునట్లు అవి నరకబడును. అది పనివాడు గొడ్డలితో చేసినపని. వెండి బంగారముల చేత పనివారు దానిని అలంకరింతురు, అది కదలక యుండునట్లు మేకులుపెట్టి సుత్తెలతో విరుగగొట్టి దాని నిలుపుదురు. అవి తాటి చెట్టువలె తిన్నగా యున్నవి. అవి పలుకవు, నడువ నేరవు గనుక వాటిని మోయవలసి వచ్చెను. వాటికి భయపడకుడి, అవి హాని చేయనేరవు, మేలు చేయుట వాటి వలనకాదు” (యిర్మియా 10:2-5).



తమ ఉనికికే కేంద్రముగా యుండాలనుకొనే వారికి విగ్రహములు పనిముట్లు. తమ గమ్యమును తామే నిర్ణయించు వారు సత్యముతో ముఖాముఖిగా రాకుండుటకు విగ్రహములు సాధనములు. వారు దేవుని, ఆయన చిత్తమును ఎదుర్కొన జాలరు. విగ్రహపూజ చేయువారు తమ్మును తామే ఎదుర్కొందురు. విగ్రహారాధనలో యున్న ఆకర్షణ అది.

## పర్యవసానము

అయినను విగ్రహారాధన యొక్క పర్యవసానములున్నవి. విగ్రహారాధన చేయువారు విగ్రహము వలె నిర్జీవముగా తయారవుదురు. వారు గొప్ప దృష్టి కలిగివారమను కొందురు గాని వారు అంధులు. దేవుని కాదనినందున వారు తమ అధోగతిని కొలత వేయలేరు. తమ మనసాక్షికి విరోధముగా ప్రవర్తింతురు. తాము అపరాధులమని వారు నిరాకరిస్తారు. వారి అపరాధము గాని, ఎరుకగాని నిరాకరిస్తారు. నిజానికి వారి అపరాధము నిర్మూలించబడదు, తగ్గించబడదు. అయితే వారి అపరాధము నాశనమును జరిగించు ఆగ్రహముగాను, హానికరక్రియలుగాను బయలుపడును.

విగ్రహారాధన అమాయక చర్య గాదు, సరదాకాదు. దాని అన్ని అవతారములలోను దేవుని యెడల దాని వ్యతిరేకతను వ్యక్తపరచును. అందువలననే లౌకిక జ్ఞానము నిశ్చయముగా విగ్రహారాధనయే. అందువలననే బైబిలు దీని విషయమై తీవ్ర హెచ్చరిక చేయుచున్నది: “వ్యభిచారిణులారా యీలోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును” (యాకోబు 4:4).

– రోనాల్డ్ బ్రాయన్ట్

# దేవుని విభజన రేఖ

ఇశ్రాయేలీయులు ఒక విగ్రహమును చేసికొని దానిని ఆరాధించినప్పుడు దేవుడు వారిని శిక్షించారు (నిర్గమ 32). "అందుకు మోషే పాళెము యొక్క ద్వారమున నిలిచి యెహోవా పక్షమున నున్న వారందరు నాయొద్దకు రండి అనగా లేవీయులందరు అతని యొద్దకు కూడి వచ్చిరి" (నిర్గమ 32:26). ఆరోజు దేవుడొక విభజన రేఖను ఏర్పరచారు.

దేవుడు నీటిని తరుచు విభజన రేఖగా వినియోగించారు.

**జలప్రళయము పాత క్రొత్త జనములకు విభజన రేఖ ఆయెను** (ఆది.కా. 6:5-7, 17). నాడున్నటువంటి దుష్టత్వమునకు జవాబుగా దేవుడు ఆనాటి లోకమును గొప్ప జలప్రళయము ద్వారా నాశనము చేసారు (ఆది.కా. 6:17). అయినను యెహోవా దృష్టిలో నోవహు కృపనొందిన వాడాయెను (ఆది.కా. 6:8). సంభవింపబోవుచున్న వినాశనమును గూర్చి అతడెట్లు స్పందించాడో గమనించుము (ఆది.కా. 6:22; 7:5). దేవునికి విధేయత చూపుటవలన నోవహు జీవితములో ఎట్టి పర్యవసానముల సంభవించాయి? రాబోవుచున్న తీర్పునకు అతడు సిద్ధపడకుండా యుండలేదు (మత్తయి 24:17- 39). అతడు దేవుని యందలి భయభక్తులతో ప్రవర్తించాడు గనుక అతని కుటుంబమును రక్షించుకోగలిగాడు (హెబ్రీ 11:7).

**ఎర్ర సముద్రము :**

బానిసత్వమునకును, స్వాతంత్ర్యమునకును మధ్యనున్న విభజనరేఖ ఎర్రసముద్రము (నిర్గమ 14:1-31). యోసేపు జీవిత కాలములో ఐగుప్తులో యున్న ఇశ్రాయేలీయులు శాంతిని సుఖాన్ని అనుభవించారు. అయితే యోసేపు మరణించిన తరువాత అతని ఎరుగని ఫరో రాజు పాలించుట మొదలిడారు (నిర్గమ 1:8). అతడు ఇశ్రాయేలీయుల జీవితమును దుర్భరము చేసాడు (నిర్గమ 1:14). వారి యొక్క కఠిన జీవితమును గూర్చి ఇశ్రాయేలీయులు ప్రలాపింపగా, యెహోవా వారి మొరనువినెను (నిర్గమ 2:23, 24; 3:7). వారిని విమోచించుటలో దేవుడు వారిని ఒకచోటికి నడిపించెను. అది ఫరో సైనికుల నుండి తప్పించుకోలేనట్లున్న ప్రదేశము. అయితే దేవుడు ఎర్రసముద్రమును రెండు పాయలుగా చీల్చగా ఇశ్రాయేలీయులు ఆరిన నేలను ఆ సముద్రమును దాటిరి. స్వతంత్రులైరి. వారు ఎర్రసముద్రమును ఏ శక్తి వలన దాటగల్గిరి? అది యెహోవా దేవుని యందలి వారి విశ్వాసము, విధేయత (హెబ్రీ 11:29). మరొకసారి విధేయత చూపు విశ్వాసము ఐగుప్తీయులకు ఇశ్రాయేలీయులకు మధ్య విభజన రేఖ ఆయెను.

**యోర్దాను నది :**

నయమాను యొక్క కుష్ఠరోగముకు దైవిక స్వస్థతకు మధ్యనున్న విభజనరేఖ యోర్దానుఆయెను (2 రాజులు 5: 1-14). నయమాను సిరియాదేశపు సైన్యాధిపతి. దేవుని అనుగ్రహము వలన అతడు విజయము సాధించాడు. అతడు ధీరుడు, శూరుడు. అయితే అతడు కుష్ఠరోగి. గాని కుష్ఠరోగము నుండి శుద్ధుడగుటకు అతడు యోర్దాను నదిలో ఏడుమారులు మునగవలసి వచ్చెను.

**నేర్చుకోదగిన పాఠము :** దేవుని వాక్యమునకు మనము విశ్వాసముతో కూడిన విధేయత చూపాలని దేవుడు కోరుచున్నారు. పై నుదహరించిన అన్ని సందర్భములలోను విధేయత ముఖ్యమైనది. సువార్తకు మనము విధేయులము కావాలని దేవుడు కోరుచున్నారు (మార్కు 16:16; అపొ.కా. 2:38).

నీ సంగతియేమిటి? దేవుని విభజన రేఖను దాటావా? అట్లయితే నీ కొరకు అనేక ఆశీర్వాదములు వేచియున్నాయి (ఎఫెసీ 1:3). ప్రభువు ఆజ్ఞలకు విశ్వాసముతో కూడిన విధేయత చూపిన వారికి స్థలము సిద్ధపరచుటకు ప్రభువు పరమునకేతెంచారు (యోహాను 14:3).

**-గస్‌నికొల్స్**

# సంక్షిప్త వార్తలు

ఆంధ్రాలో కరోనా తగ్గుముఖము పట్టినందున సత్యవాణి సువార్త పరిచర్యలు మరల కొంతమట్టుకు పుంజుకొన్నాయి. రిక్కీగూటం గారు ఇక్కడ ఇండియాలోను, రోనీగూటం గారు అమెరికాలోను విరివిగా పలుప్రాంతములు సందర్శించి సువార్త చాటుటలో నిమగ్నులైయున్నారు.

2021 అక్టోబరు 4వ తేదీనాడు ఏలేశ్వరంలోయున్న క్రీస్తుసంఘము ఏర్పాటుచేసిన సువార్త కూటములో రిక్కీ గూటం గారు వాక్యపరిచర్య చేసిరి.

2021 అక్టోబరు 5వ తేదీ నాడు పెద్దాపురం లెప్పర్ కాలనీలో యున్న క్రీస్తుసంఘము సువార్తకూటమును ఏర్పాటుచేయగా అక్కడ రిక్కీగూటం గారు వాక్యపరిచర్య చేసిరి. మరల సెప్టెంబరు 23న పెద్దాపురంలోను, సెప్టెంబరు 29న వెంకటకృష్ణరాయపురంలోను మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటుచేసి అక్కడవున్న అనేకులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించి, అవుసరమైనంత మట్టుకు వారికి ఔషధములు కూడా సరఫరాచేసిరి.

2021 అక్టోబరు 11వ తేదీ నాడు రిక్కీగారు, జాషువా గారి కుటుంబము రెండుదినముల మట్టుకు విజయనగరం, విశాఖపట్టణములలో గడిపిరి. అంతకు ముందు 9వ తేదీన చింతపల్లిలోను, 6వ తేదీన వెంకటాపురంలోను జరిగిన సువార్త సభలలో రిక్కీగూటం గారు, స్థానిక సువార్తికులు వాక్యపరిచర్య చేసిరి. 6వ తేదీ సాయంత్రం బి.కె.పల్లిలో జరిగిన స[illegible]గారు వాక్యపరిచర్య చేయగా 5గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొం[illegible]డ పతిరాజు గారు పరిచర్య చేయుచున్నారు.

2021 అక్టోబరు 22న కత్తిపూడి మండ[illegible]తి [illegible]లో జరిగిన రెండురోజుల సువార్తకూడికలలో రిక్కీగారు వాక[illegible]చే[illegible]సిరి. అక్కడ సోదరులు సిరోరాజ్యం గారు చక్కటి సేవలనందిం[illegible]న్నారు.

2021 అక్టోబరు 11వ తేదీన రిక్కీగారు ఒంగ[illegible]పట్టణమును దర్శించి అక్కడవున్న కొన్ని స్థానిక సంఘములను సహోదరులను కలిసికొని సహోదరులను సహవాసములో ప్రోత్సహించిరి.



అక్టోబరు 25వ తేదీ సోమవారం కాకినాడ సత్యవాణిలో సువార్తికుల కూడిక జరిగెను. దానిలో మతశాఖలకు చెందిన కొందరు ప్రముఖులు కూడ హాజరైరి. రిక్కీగారు చేయుచున్న ఆత్మీయ, సాంఘిక కృషిని అభినందించిరి.

అమెరికాదేశములో వుండి రోనీగూటం గారు సత్యవాణి స్కూల్ ఆఫ్ ఎవాంజలిజమ్‌ను విజయవంతముగా నడిపించుచున్నారు. భారతదేశంలో యున్న విద్యార్థులకు ఆన్‌లైన్‌లో బోధించుటకుగాను వారు అమెరికాలో అర్ధరాత్రి వరకు కృషిచేయుచున్నారు. మరియు ఇండియాలో జరుగు సేవార్ధమై అక్కడ పలు రాష్ట్రములు, సంఘములు దర్శించుచున్నారు.

సత్యవాణి స్కూల్ ఆఫ్ ఎవాంజలిజమ్‌లో జరుగు ఆన్‌లైన్ క్లాసులకు హాజరు కావాలనుకొనేవారు సత్యవాణి ఆఫీసుకు ఫోన్ చేసి వివరములు తెలిసి కొనండి లేదా 0884 – 2363722కు గాని 98489 98547కు ఫోన్ చేయండి.

## టి.వి. ద్వారా క్రీస్తు సంఘముల సువార్త పరిచర్యలు

### సత్యవాణి

| | | |
|---|---|---|
| ఆదివారం సాయంత్రం | : | 6.00 గంటలకు శుభవార్త ఛానల్‌లో |
| మంగళవారం మధ్యాహ్నం | : | 3.00 ని॥లకు నిరీక్షణ ఛానల్‌లో |
| బుధవారం ఉదయం | : | 7.30 ని॥లకు నిరీక్షణ ఛానల్‌లో |
| శనివారం ఉదయం | : | 6.30 ని॥లకు ఆరాధన ఛానల్‌లో |
| ప్రతిరోజు ఉదయం | : | 7.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రతిరోజు మధ్యాహ్నం | : | 3.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రసంగీకులు | : | జాషువా గూటం |
| | | రిక్కీ గూటం |
| | | రోనీ గూటం |

**Youtube లో satyavanicoc.kkd లో**

పై కార్యక్రమములను చూడండి

మీ బంధుమిత్రులను కూడా ప్రోత్సహించండి.

ఉచిత బైబిలు కోర్సు కొరకు మాకు ఈరోజే వ్రాయండి

### నవంబరు విషయ సూచిక


1. నీవు క్రైస్తవుడవైతివి గనుక - పేజీ 3
2. పసిబిడ్డల పాపముతో పుట్టలేదు! 8
3. రాజ్యము సంఘము ఒకటేనా? 13
4. పరిసయ్యుల నుండి యేమి నేర్చుకోగలము 18
5. మనము ఋణస్థులము 20



## SATYA VANI

**P.O.BOX. 80, KAKINADA**

**PIN : 533004. Ph : 0884 - 2363722**

**98489 98547, www.satyavanicoc.com**

**ఉచితం!** **ఉచితం!**

**మా వద్ద 25 రకములకు పైగా సువార్త సంబంధిత పుస్తకములున్నవి.**

**వాటి పోస్టేజి నిమిత్తము రూ. 120/-లు మాకు ఎమ్.ఒ. చేసి ఉచితముగా పొందండి**

**సత్యవాణి**

**7-9-35, సాంబమూర్తి వీధి,**

**కాకినాడ - 33 004.**

## సత్యవాణి స్కూల్ ఆఫ్ ఇవాంజలిజం

**బైబిలు తరగతులు**

మేము అందరికి రెండు నెలలు పాటు బైబిలు తరగతులు జూమ్ ద్వారా ఉచితముగా జరుపుటకు నిర్ణయించితిమి

సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు కోర్సు పూర్తిచేసిన తరువాత అర్హులైన విద్యార్ధులకు స్టైఫండ్ మరియు సర్టిఫికెట్ ఇవ్వబడును.

కావున ఆసక్తి గలవారు

**0884-2363722, 9848998547** గాని సంప్రదించండి.